ఆకాశానికి చిల్లు.. బాహుదా పరవళ్లు

విశాలాంధ్ర - సుండుపల్లె : మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి వరద నీరు బాహుదా నది పరవళ్ళు తొక్కింది. దీంతో మండలంలోని ప్రజలు మహిళలు పిల్లలు కేరింతలు కొట్టారు. నదీ పరివాహ ప్రాంతంలోని ఇరువైపులా రైతులు గత నాలుగేళ్లుగా సరైన వర్షాలు లేక ఉన్నది. పై భాగంలో ఝరికోన ప్రాజెక్టు కట్టడంతో దిగువకు నీరు రాక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షానికి ఎగు ప్రాంతంలోని వంకల్లోని వరద నీరు బాహుదానదిలోకి వచ్చి చేరడంతో నదిలో నీరు పరవళ్లు తొక్కుతూ శుక్రవారం తెల్లవారుజామున సుండుపల్లె చేరుకొని రాయవరం మీదుగా బాలరాచపల్లె బాహుదా నదిలోకి పరవళ్లు తొక్కింది.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం, 9 ఆగస్టు 2025 — 8 పేజీలు

హత్యా రాజకీయాలు మంచిదికాదు : వివేకా తనయ సునితారెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ఎక్కడా కూడా హత్యా రాజకీయాలు ఉండకూడదనేదే తమ స్వభావని మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి తనయ సునీతారెడ్డి పేర్కొన్నారు. పులివెందుల తండ్రి వివేకా జయంతిని పురస్కరించుకుని పులివెందుల పట్టణంలోని వివేకా సమాధి వద్ద ఆమెతో పాటు భర్త నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డిలు నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకంటే వైఎస్ అవినాష్‌రెడ్డి పదేళ్ల చిన్నోడన్నారు. చిన్నప్పుడు తాను అవినాష్‌రెడ్డి మిగతా అక్కచెల్లెలు, సోదరులకు కలిసి ఆడుకునేవారమన్నారు. కానీ అవినాష్‌రెడ్డి పెద్దయ్యాక ఎందుకు మారిపోయాడో అర్థంకావడంలేదన్నారు. వివేకా మరణించన రోజు ఆదినారాయణరెడ్డి, బిటెక్ రవి, సతీష్‌రెడ్డిల పేర్లను ఓ కాగితంలో రాసుకుని నాకు ఇచ్చారన్నారు. ఆ నాడే నాకు తండ్రి మృతిపై అనుమానం వచ్చిందన్నారు. జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత తండ్రి వివేకా కేసులో సిట్ విచారణకు ఆదేశించారన్నారు. కానీ ఇప్పటికీ తండ్రి కేసులో దోషులెవరో తేలలేదన్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా జరిగిన దాడులలో పోలీస్ అధికారులతో అవినాష్‌రెడ్డి, సతీష్‌రెడ్డిలు వాగ్వాదం సామాజిక మాధ్యమాల ద్వారా చూశానన్నారు.

2 లో

ఎన్నిక చిన్నది - యుద్ధం పెద్దది

- పట్టుబిగిస్తున్న టిడిపి
- పట్టు వదలని వైసిపి
- ఇదీ..పులివెందుల సమరాంగణం

ఎన్నిక చిన్నదే. కానీ యుద్ధం మాత్రం పెద్దగా జరుగుతోంది. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల వేళ దాడులు, ప్రతిదాడులు. కేసుల పరంపరలు. ప్రచారం తారాస్థాయికి చేరింది. స్థానిక. జిల్లాయేతర ప్రాంతాల నుంచి అగ్రశ్రేణి నాయకులు, ఇక్కడే మకాం వేస్తున్నారు.

విశాలాంధ్ర-పులివెందుల: ఆయా పార్టీల అభ్యర్థుల తరుపున ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. 2012లో జరిగిన జెడ్పీటీసీ ఎన్నికల్లో మండల పరిధిలోని తుమ్మలపల్లికి చెందిన మహేశ్వరరెడ్డి అప్పట్లో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలుస్తోంది. 2023లో ఆయన మరణానంతరం ఉప ఎన్నిక అనివార్యమైంది. జెడ్పీటీసీ పరిధిలో కనంపల్లె, ఇ కొత్తపల్లె, ఎర్రబల్లి, అచ్చవెల్లి, తుమ్మలపల్లి, రచ్చుమర్రివారిపల్లె పంచాయతీలు ఉన్నాయి. మొత్తం 10600 పైచిలుకు ఓటర్లు ఉన్నారు. తాజాగా ఈ జెడ్పీటీసీ స్థానానికి 12 మంది పోటీ పడుతున్నారు. ఇందులో వైసిపి తరుపున మహేశ్వరరెడ్డి కుమారుడు హేమంత్‌రెడ్డి, టిడిపి తరుపున ఆ పార్టీ ఇన్‌చార్జి బిటెక్ రవి సతీమణి లతారెడ్డిల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. కాంగ్రెస్ తరుపున శివకల్యాణ్‌రెడ్డితో మరికొంత మంది స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల కదనరంగంలో ఉన్నారు. 12న ఉప ఎన్నికల జరుగుతుండటంతో ఎన్నికల ప్రచారానికి మూడు రోజుల గడువు మాత్రమే మిగిలి ఉంది. జెడ్పీటీసీ స్థానాన్ని ఎలాగైనా కైవశం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రాబు ఆదేశించినట్లు తెలుస్తోంది. ఇదే తరహాలో వైసిపి

2 లో

14నెలలు అవుతున్నా ఒక్క ఇల్లు నిర్మించలేదు

8 లో

- ఇళ్ల స్థలాలపై పోరాటం తప్పదు
- సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

వివేకాకు ఘన నివాళి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని రాజారెడ్డి ఘాట్ వద్ద శుక్రవారం సునీతారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి దంపతులు మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తండ్రి జ్ఞాపకాలను సునితారెడ్డి జ్ఞప్తికి తెచ్చుకున్నారు. అనంతరం ఆమె నివసించిన ప్రదేశం, కుటుంబ సభ్యులు గడిపిన క్షణాలను గుర్తుకు తెచ్చుకున్నారు.

ఆక్రమణలో భైరాన్ చెరువు.!

భారీ వర్షానికి నీట మునిగిన ఇళ్లు
కొట్టుకుపోయిన రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

విశాలాంధ్ర - సుండుపల్లె : గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఏరా రెడ్డి ఆదినారాయణ రెడ్డి జలాశయం పించా ప్రాజెక్ట్ తో పాటు చెరువులు కుంటలు నిండి పొల్లుతున్నాయి. అయితే గత నాలుగు సంవత్సరాల కిందట నివర్ తుఫాన్ కారణంగా పింఛ ప్రాజెక్టుతో పాటు పలు చెరువులు తెగిపోయాయి. మండల కేంద్రానికి సమీపంలోని బైరాన్ చెరువు, మరువ తెగిపోయింది,అలాగే కొత్తకుంట చెరువు తెగిపోయింది. అయితే ఎవరి తుఫాన్ అనంతరం ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.నాగేంద్ర నాయక్ తెగిపోయిన చెరువులను పరిశీలించి, మరమ్మతులు చేసేందుకు ప్రతిపాదనలు పంపినట్లు అప్పట్లో తెలిపారు. అయితే ఐదు సంవత్సరాల కాలంలో ఇప్పటివరకు మరమ్మతులకు నోచుకోలేదు. చెరువుల్లో నీరు పుష్కలంగా ఉంటేనే బావులలో నీరు ఉంటుందని రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు అంటున్నారు. అయితే గత నాలుగు ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బైరాన్ చెరువు చెరువు నుండి అర్ధరాత్రి

2 లో

టిడిపి నుండి వైఎస్ఆర్సిపిలోకి
వంద కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - పులివెందుల : పులివెందుల మండలం శుక్రవారం కొత్తపల్లి గ్రామంలోని టిడిపి నుంచి 100 కుటుంబాలు వైసీపీ లో ఎంపీ అవినాష్ రెడ్డి సమక్షం లో చేరారు. వైయస్ కుటుంబం నుంచి మా గ్రామానికి ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని టిడిపి నాయకుల ప్రలోభాలకు లొంగకుండా మేము 100 కుటుంబాలు వైఎస్ఆర్సిపి లో చేరడం జరిగిందని వారు అన్నారు. పులివెందుల జడ్పిటిసి అభ్యర్థి హేమంత్ రెడ్డి విజయం కోసం మేము కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బలరాం రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

మొట్నూతలపల్లెలో
టీడీపీలో 20 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - పులివెందుల : వైయస్సార్సీపీ నుండి పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నిక సందర్భంగా శుక్రవారం మోట్నుతల పల్లె గ్రామంలో టిడిపి అభ్యర్థి లతా రెడ్డి మద్దతుగా వైయస్సార్సీపి నుండి తెలుగుదేశం పార్టీలోకి సుమారు 20 కుటుంబాలు చేరారు. బీటెక్ రవి కండువాలు కప్పి పార్టీలోకి వారిని సాదరంగా ఆహ్వానించడం జరిగింది. అనంతరం గ్రామంలో బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ కుమార్ రెడ్డి, లింగారెడ్డి, డిసిసిబి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి మరియు స్థానిక టిడిపి నేతలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. వీరితోపాటు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

ఎన్నిక చిన్నది - యుద్ధం పెద్దది

(మొదటి పేజీ తరువాయి)
అధినేత జగన్ కూడా వైసిపి అభ్యర్థి విజయం సాధించాలని పార్టీ నేతలకు, కార్యకర్తలకు దశాదిశ నిర్దేశించినట్లు తెలుస్తోంది. ఒక వైపు బిటెక్ రవి, ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డిలు గెలుపు కోసం లెక్కకు మించి శ్రమిస్తున్నారు. మరోవైపు ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎస్‌వి సతీష్‌రెడ్డిలు కూడా వైసిపి అభ్యర్థిని గెలిపించుకునేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఓటరన్న ఏ వైపు మొగ్గు చూపుతారో అంతుచిక్కడంలేదు. విజయంపై అటు టిడిపి ఇటు వైసిపి నాయకులు తమదంటే తమదేనంటూ ధీమా వ్యక్తంచేస్తున్నారు. మూడు రోజుల్లో అభ్యర్థుల భవితవ్యం కూడా తేలనుంది. ఈ పరిణామ క్రమంలో విజయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. విజయం ఎవరిదన్న అంశం ఫలితాలు వెల్లడయ్యే వరకు వేచిచూడాల్సిందే.

ఆక్రమణలో భైరాన్ చెరువు.!

(మొదటి పేజీ తరువాయి)
సమయంలో మొరవ లేని కారణంగా చెరువుకు దిగువ బాగాన ఉండే పత్తి వాండ్లపల్లె గ్రామంలోకి వరద నీరు,ఇళ్లలోకి చేరడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. వర్షాల పడి చెరువులు నిండిన ప్రయోజనం లేకుండా పోతుందని, చెరువులోని నీటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఇదిలా ఉంటే మరోవైపు చెరువును ఏడు ఎకరాలకు పైగా ఆక్రమణలకు గురికావడం కాలక్రమేనా చెరువు తగ్గిపోయి వరద నీరు వచ్చినప్పుడు ఇళ్లలోకి రావడం, పట్టా పొలాల్లోకి వచ్చి పంట నష్టం కూడా జరుగుతోందని ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువును, కుంటలను, కాపాడి తమ ప్రాణాలను రక్షించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడి చెరువులు, కుంటలు నిండాయని ఆనందపడాలో లేక ఉన్న నీరు కొట్టుకునిపోయాయని బాధపడాలో తెలియని స్థితిలో రైతుల ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించి రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. తెగిపోయిన రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు భారీ వర్షానికి మండల కేంద్రానికి సమీపంలోని పత్తివాండ్లపల్లె గ్రామానికి వెళ్లే రహదారి గత రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్డు కొట్టుకుపోవడంతో రెవిన్యూ అధికారులు యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక మరమ్మతులను చేయించారు.

హత్యా రాజకీయాలు మంచిదికాదు : వివేకా తనయ సునితారెడ్డి

(మొదటి పేజీ తరువాయి)
ఆ దృశ్యాలు చూసిన తర్వాత పోలీసులు ఎవరికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారన్న అంశం తనకు అర్థమైందన్నారు. కానీ నాన్న తండ్రి హత్య కేసులో న్యాయం జరిగే వరకు పోరాడుతానని, తప్పక న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు సునితా రెడ్డి వెల్లడించారు.

వరాల తల్లి వరలక్ష్మీ దేవి అనుగ్రహం

విశాలాంధ్ర, -బ్రహ్మంగారి మఠం : సాధారణంగా శ్రావణ మాసం వచ్చిందంటే చాలు మహిళలు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో నిమగ్నమవుతారు.పూజలు, నోములు,వ్రతాలతో నిత్యం తీరిక లేకుండా భక్తిలో మునిగి తేలుతారు.ఇక వరలక్ష్మీ వ్రతం పై ప్రత్యేక దృష్టి సారించి ఎంతో శ్రద్ధతో నిర్వహిస్తారు.వరాల తల్లి వరలక్ష్మీ దేవి అనుగ్రహం కోసం ప్రతి మహిళా తమకు తోచిన విధంగా ఈ వ్రతం చేసుకుంటారు.ఈ ఏడాది ఆగస్టు 8వ తేదీ శుక్రవారం రోజు వరలక్ష్మీ వ్రతం జరుపుకోనున్నారు.మరి ఏ సమయంలో వరలక్ష్మీ వ్రతం జరుపుకోవాలి..? ఎలా జరుపుకోవాలి..? ఏ నియమాలు పాటించాలో ఈ కథనంలో తెలుసుకుందాం.ఈ సంవత్సరం వరలక్ష్మీ వ్రతాన్ని ఆగస్టు 8వ తేదీన జరుపుకోబోతున్నారు.అయితే ప్రతి శుక్రవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రాహుకాలం ఉంటుంది. కాబట్టి వరలక్ష్మీ వ్రతానికి సంబంధించిన పూజా కార్యక్రమాలను ఉదయం 10.30 లోపు పూర్తి చేసుకుంటే మంచిదని పండితులు సూచిస్తున్నారు.అలా వీలు కాని పక్షంలో మధ్యాహ్నం 12 గంటల తర్వాత చేసుకోవాలని చెబుతున్నారు.కానీ 10.30 నుంచి 12 మధ్య అసలు పూజ చేయకపోవడం మంచిదని సూచిస్తున్నారు.ఈ రోజు వరలక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే అమ్మవారి అనుగ్రహంతో సిరి సంపదలు కలుగుతాయని జీవితంలో డబ్బులకు లోటు ఉండదని విశ్వాసం. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కానాల మల్లికార్జునరెడ్డి ఆయన సతీమణి మాధవరెడ్డి తో వరలక్ష్మి వ్రతం అమ్మవారి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు,

శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతం

తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ ఆస్థాన మండపంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరిగింది. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా వేకువజామున అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించారు. ఈ పర్వదినాన అమ్మవారు బంగారు చీరతో విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.అనంతరం శ్రీ పద్మావతీ అమ్మవారి ఉత్సవమూర్తిని ఆస్థాన మండపానికి వేంచేపు చేసి పద్మపీఠంపై ఆశీనులను చేశారు. అక్కడ విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కలశస్థాపన, అమ్మవారి ఆరాధన, అంగపూజ, లక్ష్మీ సహస్రనామార్చన, అష్టోతర శత నామావళి నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని రోజా, చామంతి, మల్లె, సంపంగి, తులసి, పన్నీరు ఆకు, మరువము, తామరపూలు, వృక్షి వంటి సాంప్రదాయ పుష్పాలతో అమ్మవారిని ఆరాధించారు.ఈ సందర్భంగా అమ్మవారిని 9 గ్రంథులతో(నూలుపోగు) అలంకరించారు. ఒక్కో గ్రంథిని ఒక్కో దేవతకు గుర్తుగా ఆరాధించారు.భవిష్యోత్తర పురాణంలో వ్యాస భగవానుడు వరలక్ష్మీ వ్రతం పూజావిధానాన్ని, మహత్యాన్ని తెలియజేశారని ఆలయ అర్చకులు శ్రీ శ్రీనివాస ఆచార్యులు తెలిపారు. పూర్వం శంకరుడు పార్వతిదేవికి ఈ వరలక్ష్మీ వ్రతం విశిష్ఠత, ఆచరించవలసిన విధానాన్ని తెలియ చేసినట్లు పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు. త్రేతాయుగంలో కుండలినీ నగరంలో నివసించిన చారుమతి అనే భక్తురాలు వరలక్ష్మీ నోము ఆచరించి పొందిన ఫల ప్రదాన్ని ఈ సందర్భంగా వివరించారు. సాక్షాత్తు శ్రీ మహాలక్ష్మి ప్రీతితో తిరుచానూరులో శ్రీ పద్మావతీ అమ్మవారు అవతరించారని, వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలకు సత్సంతానం, దీర్ఘమాంగల్యాసౌఖ్యం, సిరిసంపదలు, ఆరోగ్యం, కుటుంబ సౌఖ్యం వంటి ఎన్నో మహాఫలాలు కలుగుతాయని పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు.తరువాత 12 రకాల వివిధ నైవేద్యాలను అమ్మవారికి నివేదించారు. అనంతరం మహా మంగళ హారతితో వరలక్ష్మీ వ్రతం ముగిసింది.ఈ సందర్భంగా టిటిడి ఈవో శ్రీ జె.శ్యామల రావు మీడియాతో మాట్లాడుతూ, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత వైభవంగా నిర్వహించినట్లు చెప్పారు.ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడికి అమ్మవారి ప్రసాదాలు అందించేలా చర్యలు చేపట్టామన్నారు.మహిళలు పెద్ద సంఖ్యలో వ్రతంలో పాల్గొన్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక క్యూలైన్లు, అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ, తదితర ఏర్పాట్లు చేశామన్నారు. వరలక్ష్మీ వ్రతాన్ని భక్తులు వీక్షించేలా ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు అందించామన్నారు. ఈ సందర్భంగా ఏపీ, తెలంగాణ వ్యాప్తంగా టిటిడికి చెందిన 52 ఆలయాల్లో 8 లక్షల గాజులు, 1.60 లక్షల కంకణాలు, 1.60 లక్షల పసుపు దారాలు, 1.60 లక్షల కుంకుమ ప్యాకెట్లు, లక్ష్మీ అష్టోత్తర శతనామావళి పుస్తక ప్రసాదాలను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, జి.భానుప్రకాశ్ రెడ్డి, టిటిడి ఎక్స్ అఫిషియో మెంబర్ శ్రీ దివాకర్ రెడ్డి, జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, హెడిపిపి సెక్రటరీ శ్రీరాం రఘునాథ్, విజివోలు శ్రీ సురేంద్ర, శ్రీ రాంకుమార్ , ఏఈఓ దేవరాజులు, ఆలయ అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ రమేష్, శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

స్వర్ణ రథంపై సిరులతల్లి విహారం

తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో శ్రీ వర మహాలక్ష్మి వ్రత మహెూత్సవం భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సాయంత్రం 6 గంటల నుంచి సిరుల తల్లి స్వర్ణ రథంపై అంగరంగ వైభవంగా విహరించారు. రథం అలంకరించిన బంగారు వెలుగుల్లో శోభాయానంగా సాగింది. ప్రత్యేక ఆకర్షణగా అమ్మవారి అష్టలక్ష్మి అవతారాలు, భక్తుల భజనలు, నాట్యాలు, కోలాటాలు, మంగళ వాయిద్యాల నాదం ఇవన్నీ కలసి భక్తి తరంగాల్ని మరింత అందంగా మారాయి. అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు తిరుచానూరుకు తరలివచ్చి, మాడవీధుల్లో శ్రీ పద్మావతి అమ్మవారిని, శ్రీవర మహాలక్ష్మి దివ్య స్వరూపాన్ని కనులారా ఆస్వాదించారు. స్వర్ణ రథోత్సవంతో తిరుచానూరు మాడ వీధుల్లో ఒక ఆధ్యాత్మిక పండుగలా మారింది. ఈ రథోత్సవాన్ని టిటిడి ఈవో శ్యామల రావు దంపతులు లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, విజివోలు సురేంద్ర, రాంకుమార్, ఏఈవో దేవరాజులు, ఆలయ అర్చకులు బాబుస్వామి, శ్రీనివాసచార్యులు, సూపరింటెండెంట్ రమేష్, శ్రీవాణి, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు, ప్రసాద్, సుభాష్కర్ నాయుడు, చలపతి, సుబ్బరాయుడు ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)
1st Floor, Triveni Complex Abids, Hyderabad-500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/158/2024 04-08-2025

Union Bank of India
Versus
Chavva Prathap Reddy and Others

To:
(CD 1) **Chavva Prathap Reddy** S/o Gangi Reddy, Occ: Cultivator, R/o. H.No.2-68, Donclavagu Village, YSR Kadapa District, Andhra Pradesh

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT2), in OA/223/2021 an amount of **Rs.20,70,969/- (Rupees Twenty Lakhs Seventy Thousands Nine Hundred Sixty Nine Only)** along with pendentellite and future interest @ 11.40 % Simple Interest Yearly w.e.f. **06/04/2021** till realization and costs of **Rs.53,110/- (Rupees Fifty Three Thousands One Hundred Ten Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on **04/09/2025 at 10:30** a.m. for further proceedings.

5. In addition to the sum aforesaid, you will also be liable to pay

(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.

(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **08.04.2025.**

Sd/- Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)

శిరస్త్రాణ ధారణపై యువత నిర్లక్ష్యం..ఆగని మృత్యుహేళ

విశాలాంధ్ర -సింహాద్రిపురం: నిండు జీవితానికి ద్విచక్ర వాహనంలో ప్రయాణించే వాహనదారునికి హెల్మెట్ రక్షణ అని ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ద్విచక్ర వాహన ప్రమాదంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. 90 శాతం వాహనదారుల నిర్లక్ష్య కారణమైతే మిగతావి రహదారి సమస్యలు ఇతర సాంకేతిక తప్పిదాలతో సంభవిస్తున్నాయన్నారు. ఎక్కువ శాతం ద్విచక్ర వాహనాల్లో ప్రయాణించే వాహనదారులే మృత్యులోనూ యువత ఎక్కువమంది ఉండగా శిరస్త్రాణం ధరించకపోవడం వల్లే వారు ప్రాణాలు కోల్పోతున్నారు. తమ కన్న తల్లిదండ్రులు చేతికొచ్చిన పిల్లవాలను అలా ప్రమాద గురైనప్పుడు వారికి కడుపుకోత మిగిల్చిన వారే ఉంటారు కాబట్టి ప్రతి యువకుడు ప్రతి ద్విచక్ర వాహనదారుడు కచ్చితంగా హెల్మెట్ పెట్టుకోవాలన్నారు. చలానాలతో వాత పెడుతున్న శిరస్త్రాణం ధరించని వారికి పోలీస్ శాఖ ఏటా చలానాలు విధిస్తూనే ఉంది పదేపదే పట్టబడుతుంటే కౌన్సిలింగ్ ఇస్తుంది తల్లిదండ్రులకు సైతం అవగాహన కల్పిస్తున్నారు కానీ మైనరు డ్రైవింగ్ అతివేగానికి అడ్డుకట్ట పడటం లేదు. మైనర్ పిల్లలు డ్రైవింగ్ చేస్తే ఆ వాహనాన్ని సీజ్ ఏసి జరిమానా విధిస్తామన్నారు. ప్రాణాలు తీస్తున్న ఉదాసీనత గ్రామీణ రహదారులనే నిర్లక్ష్యం శిరస్త్రాన దారణ పై ఉదాసీనతే వాహన దారుల ప్రాణాలు మీదకు తెస్తుంది. మలుపులలో అపసవ్య దిశలో ప్రయాణించి ఎదుటివారిని ప్రమాదంలోకి నెట్టేస్తున్నారు. హెల్మెట్ ధరించని వారిలో 90 శాతం మంది అక్షరాసులే. హెల్మెట్ ప్రాధాన్యం గురించి వివరిస్తున్నాం పాఠశాలలు కళాశాలలు సదస్సు నిర్వహిస్తున్నాం మైనర్ల డ్రైవింగ్ పై తల్లిదండ్రులు కౌన్సిలింగ్ ఇస్తున్నాం హెల్మెట్ వు టేనే ప్రాణాలు పదిలమణి భావించాలి ఐఎస్ఐ నాణ్యత కలిగిన వాటినే వాడాలి ఫోన్లో మాట్లాడుతూ వాహనం నడపొద్దు. పల్లె రహదారులైనా నిబంధనలు పాటించడం మరవద్దు రవికుమార్ తెలిపారు.

రేపు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడి సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-వాల్మీకిపురం : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఈనెల 10న ఆదివారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటికి విచ్చేసి పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా బీజేపీ ఏర్పాటు చేసిన ర్యాలీలో మరియు బిజెపి కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారు. కావున ఈ కార్యక్రమానికి వాల్మీకిపురం మండలం బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుకున్నట్లు వాల్మీకిపురం మండల బిజెపి అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, విష్ణు చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ బిజెపి కార్యవర్గ సభ్యులు మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఉదయం 7.30 గంటలకు ఈ కార్యక్రమానికి హాజరయ్యేవారి కోసం స్థానిక రాముల వారి గుడి వద్ద నుండి బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

అనారోగ్య సమస్యలున్నవారికి సీఎం సహాయనిధి అత్యంత కీలకం : నల్లారి

కలికిరి-విశాలాంధ్ర: కలికిరి వివిధ కారణాల అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అత్యంత కీలకమని పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. పీలేరు నియోజకవర్గంలో అనేక కారణాల వల్ల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన పేదలకు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు. పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 18 మంది లబ్దిదారుల కుటుంబాలకు 25లక్షల 99వేల 98 రూపాయలు చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా సహాయం అందించడం జరుగుతుందన్నారు.

ఉప ఎన్నిక ప్రచారంలో మేకల

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పులివెందుల జడ్పిటిసి స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికకు సంబంధించి జరుగుతున్న ప్రచారంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, తెదేపా నియోజకవర్గ బాధ్యులు భూపేష్ రెడ్డితో కలిసి శుక్రవారం ఎర్రగుంట్ల మండల బిజెపి బాధ్యులు మేకల జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్ కూటమి శ్రేణులతో కలిసి పలు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెదేపా అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

చంద్రబాబుకు, సవితమ్మ కృతజ్ఞతలు

బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రమణ్యం

విశాలాంధ్ర-చెన్నూరు : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించినటువంటి 25 వేల రూపాయలు, నేతన్న భరోసా సంక్షేమ పథకం చేనేతలకు ఊరట ఇస్తుందని ముఖ్యమంత్రికి, చేనేత మంత్రికి బీసీ సెల్ అధికార ప్రతినిధి సుబ్రహ్మణ్యం కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం ఆయన విలేఖరులతో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేనేత రంగాన్ని భూస్థాపితం చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పునర్జీవం పోసిందన్నారు. చేనేత మొగ్గానికి 200 యూనిట్లు, మరమగ్గానికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్తును అందించినటువంటి ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీ రాష్ట్ర ప్రభుత్వమే భరించేందుకు సిద్ధమవడం నేతన్నకు శుభసూచికమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు బిడిగింజల మురళి, వెంకటేశు, మాధవ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్దే మా ప్రధాన లక్ష్యం - ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్దే మా ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి తనయులు ముక్కా సాయి వికాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బాలిరెడ్డిపల్లి గ్రామంలో లక్షలాది రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే,యువ నాయకులు సాయివికాస్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశల వారీగా అన్ని గ్రామాలలో సిమెంట్ రోడ్డు నిర్మాణాలు చేపడతామన్నారు. తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు గజ్జల రమణారెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ తో తిరుపతి రమాదేవి కార్పొరేట్ ఆసుపత్రి లో చికిత్స పొంది కొంచెం బాగయిన తరువాత ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, సాయివికాస్ రెడ్డి రమణారెడ్డి ఇంటికి వెళ్ళి అప్యాయంగా పలకరించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం గురించి ఆందోళన చెందవద్దు మీకు మేము అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, అకేపాటి సుకుమార్ రెడ్డి, తల్లెం రమణారెడ్డి, ఉడుం శివకుమార్ రెడ్డి, కంబాలకుంట నాగరాజు, జోగినేని మణి, మాచిపల్లి చంద్రశేఖర్రెడ్డి, గజ్జల కృష్ణారెడ్డి, అడపాల ప్రేమ్,కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

'దొంగ ఓట్ల' మోడీ ప్రభుత్వం, ఎన్నికల సంఘం దేశద్రోహం

కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : భారతీయ జనతా పార్టీ, కేంద్ర ఎన్నికల సంఘం కుమ్మక్కై దొంగ ఓట్ల చౌర్యంతో 2024 ఎన్నికల ఫలితాలను తారుమారు చేసి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సారథ్యంలో ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి దేశద్రోహానికి పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడపలోని తన కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ రాజధాని ఢిల్లీలో లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సాక్ష్యాధారాలతో సహా 2024 ఎన్నికల్లో సుమారు 25 లోక్సభ స్థానాల్లో కేంద్ర ఎన్నికల సంఘం, భారతీయ జనతా పార్టీ కుమ్మక్కై దొంగ ఓట్ల ద్వారా ఆ పార్టీకి ఎక్కువ స్థానాలు లభించేటట్లు చేశారని విమర్శించారన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు సెంట్రల్ మహదేవపుర లోక్సభ స్థానంలో దొంగ ఓట్ల ద్వారా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కేంద్ర ఎన్నికల సంఘం సాయంతో గెలిచిన తీరును ప్రదర్శించారని తెలిపారు. అంతేకాకుండా 2014, 2019, 2024 సంవత్సరంలో జరిగిన లోక్సభ ఎన్నికల్లో వరుసగా భారతీయ జనతా పార్టీ కేంద్ర ఎన్నికల సంఘంతో కుమ్మక్కై వరుసగా ఎన్నికల ఫలితాలను తనకు అనుకూలంగా మార్చుకుందని ఆరోపించారు. అందువల్ల ఈ ఎన్నికల ఫలితాల కుంభకోణానికి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయానా రహమతుల్లా ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సయ్యద్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు: చైర్మన్ కృష్ణతేజ

విశాలాంధ్ర-వేంపల్లి: శ్రావణమాసోత్సవాల సందర్భంగా గండి క్షేత్రానికి విచ్చేసే వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయపాలక మండలి చైర్మన్ కావలి కృష్ణతేజ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ శ్రావణమాస ఉత్స వాలలో భాగంగా ఆగష్టు 9 న మూడవ శ్రావణ శనివారం కావడంతో వేలాది మంది భక్తులు గండిక్షేత్రానికి తరలివస్తారని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఆర్కేవ్యాలీ ఎస్ఐ రంగారావు ఆధ్వర్యంలో పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా గండి క్షేత్రం సమీపంలోని వీరన్న గట్టుపల్లె క్రాస్ రోడ్డు వద్దనే పోలీసులు వాహనాలు నిలిపివేస్తారని తెలిపారు. వాహనాలను అక్కడే పార్కింగ్ చేసి గండిక్షేత్రంకు భక్తులు కాలినడకన చేరుకోవాలన్నారు. వృద్ధులు,వికలాంగులకుఇబ్బందిపడకుండా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సహకారంతో వద్దులకు, దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయం కల్పించినట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణంలో నేడు(శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏపీఎస్పీడీసీఎల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. ప్రియదర్శన్ రెడ్డి తెలిపారు. విద్యుత్ లైన్లలో మెయింటెనెన్స్ పనులలో భాగంగా ముద్దనూరు రోడ్డు, కడప రోడ్డు, వేంపల్లి రోడ్డు, రాణి వనం, వినాయక నగర్, సుందరయ్య నగర్, ప్రొద్దుటూరు రోడ్డు, ఎస్టేట్ ప్రాంతాలలో ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. సరఫరాలో కలుగు అంతరాయానికి ప్రజలు సహకరించాలన్నారు.

వరలక్ష్మీ వ్రతం పూజలలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర -యర్రగుంట్ల : కమలాపురం శాసన సభ్యులు పుత్ర చైతన్య రెడ్డి హైదరాబాదులోని నివాసంలో శుక్రవారం జరిగిన వరలక్ష్మీ వ్రతం పూజలలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సెంట్రల్ టీం పరిశీలన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులు, ఇతరత్రా వాటిపై సెంట్రల్ టీం అధికారుల బృందం శుక్రవారం రెండవ రోజు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలన జరిపారు. మండలంలోని చిలమకూరు గ్రామపంచాయతీ పరిధిలో ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ పథకం కింద చేపట్టిన పనులను, పిఎంఏవై పథకం ద్వారా నిర్మితమైన పక్కా గృహాలను వీరు పరిశీలించారు. అలాగే సామాజిక పింఛన్ల అమలుపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట రమణయ్య అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతం వేడుకలు

విశాలాంధ్ర-సుండుపల్లి : మండల పరిధిలోని పండితుల సూచన మేరకు వరాల తల్లి వర లక్ష్మి దేవి అనుగ్రహం కోసం చాలామంది మహిళలు శుక్రవారం సూర్యోదయానికి ముందుగానే నిద్రలేచి ఇల్లు వాకిలి శుభ్రం చేసుకొని ముగ్గులు వేసి తల స్నానం చేసి గుమ్మాలకు పసుపు కుంకుమ బొట్లు పెట్టి అలంకరించారు. పలు రకాల నైవేద్యాలు సిద్ధం చేసుకు న్నారు. మహిళలకు సకల సౌభాగ్యాలు కలుగుతాయని నమ్మకం.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం : ప్రతినెల రెండవ శనివారం జరిగే విద్యుత్ సబ్ స్టేషన్‌లలో మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 09:00 గంటల నుండి 1.00 వరకు బ్రహ్మంగారి మఠం మండలంలోని బ్రహ్మంగారి మఠం, మల్లే పల్లి, టి చౌదరి వారి పల్లె, అగ్రహారం సబ్ స్టేషన్ ల నుండి విద్యుత్ సరఫరా అవుతున్న అన్ని గ్రామాల ప్రజలకు, రైతు సోదరులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుం ది. ప్రజలు, వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారి రవిశంకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు,

ఘనంగా మండలంలో వరలక్ష్మీ వ్రతాలు

విశాలాంధ్ర-నందలూరు : మండలంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతాలు మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతీ పరిధిలోగల అరవపల్లె ఎన్టీఆర్ నగర్ నందు వరలక్ష్మి వ్రతం వేడుకలు వ్రతాన్ని పురస్కరించుకొని మహిళలు వేకువజామునే నిద్రలేచి, ఇళ్ల ముందురంగవల్లులు వేసిఅందంగాతీర్చిదిద్దారు. గుమ్మాలకుఅరటి ,మామిడి తోరణాలు కట్టి అలంకరించారు. అమ్మవారిని అందంగా అలంకరించి, ఇష్టమైన ప్రసాదాలను తయారుచేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు.

ఏరులై పారుతున్న మద్యం.!

- ◆అడుగడుగునా బెల్టు దుకాణాలు
- ◆ఉత్తుత్తిగా ఎక్సైజ్ శాఖ తనిఖీలు
- ◆పది సీసాలు మించి పట్టుకోని అధికారులు
- ◆దాడులు జరిగినా మూతపడని వైనం
- ◆ఎక్సైజ్ శాఖపై ప్రజల్లో ఆగ్రహం

విశాలాంధ్ర- బద్వేల్ /అట్లూరు : అక్కడ కలదు ఇక్కడ లేదని సందేహమే వలదు... ఎందెందు వెతికి చూసినా కావలసిన మద్యం అందే లభ్యం అగును. అదీ కడప జిల్లా బద్వేల్ పట్టణం పరిస్థితి. మద్యాన్ని గ్రామాల్లో బడి పక్కన, గుడి పక్కన ఉండకూడదన్న నిబంధన వున్నా ఇక్కడ అవేవీ పట్టని పరిస్థితి. చివరకు ఇక్కడ పాన్ షాపుల్లో, ఐష్ బళ్ళ దుకాణాల్లో కూడా మద్యం దొరికే వెసులు బాటు కూడా ఉంది. ఎక్కడబడితే అక్కడే మద్యం (బెల్ట్) షాపులు వెలుస్తుండటంతో మందుబాబులు దొరికిన మద్యాన్ని పూటుగా తాగి ఇష్టారాజ్యంగా రోడ్లపై చిందులు వేస్తున్నారు. అంత వరకు బానే ఉన్నా... నడిరోడ్లపై విచ్చలవిడిగా దొరుకు తుండడంతో అటుగా వెళ్ళే మహిళలు, విద్యార్థినులు పలు ఇబ్బందులకు గురవుతు న్నారు. నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు 24 గంటలూ మద్యాన్ని విక్రయిస్తూ, ప్రజల ఆరోగ్యానికి, జేబులకు చిల్లు పెడుతున్నారు. వీధికో బెల్ట్ పులు విచ్చలవిడిగా నిర్వహిస్తుం డడంతో ప్రభుత్వానికి రావాల్సిన భారీ ఆదాయా నికి గండికొడుతున్నారు. ఇటువంటి పరిస్థితు లను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికా రులు చూసీచూ డనట్టు వ్యవహరిస్తున్నారు. దాడులు పేరుతో తూతూ మంత్రంగా చర్యలు చేపట్టి మళ్లీ మౌనం వహిస్తున్నారు. ఇప్పటివరకు మద్యం విక్రయించిన బెల్ట్ షాపులపై ఒక్క కేసులో కూడా 8 సీసాల మించి పట్టుకోలేదంటే ఎక్సైజ్ అధికారుల తీరు ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు. అలాగే అధికార యంత్రాంగం వీటిపై ఉన్న మమకారం కూడా కొట్టొచ్చినట్టు తెలుస్తుంది. ఏ బెల్ట్ షాప్ లో ఎప్పుడూ ఒకసారి రైడ్ అవుతుందో ఎంత కేసు రాస్తారో ఎన్ని బాటిళు పట్టుకెళ్తారో బెల్ట్ షాపు దుకాణదారులు ముందుగానే చెప్పేస్తున్నారు. అది చూస్తే ఎక్సైజ్ అధికారులకి వాళ్లకి ఉన్న తంతు ఏంటో జనాలకు ఇట్టే ఇట్టే అర్థం అయిపోతుంది. లైసెన్సుదారుల మద్యం దుకాణాలతో పోల్చితే, బెల్ట్ షాపుల్లో రెట్టింపు ధరలకు మద్యం విక్ర యాలు జరుపుతున్నారు. ఈ బెల్టు షాపు యజమానులు కల్తీ మద్యాన్ని విక్రయిస్తూ, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. ఎక్కడ బడితే అక్కడ బెల్టుషాపుల్లో మద్యం విక్రయాలు జరుపుతుండడంతో ధర ఎక్కువైనా ఏ సమయం లోనైనా దొరికే వీలుంటుందని భావించి ఎంత ధరకైనా కొనేస్తూ నాణ్యత లేని మద్యం తాగుతు న్నారు. ప్రభుత్వం బెల్ట్ షాపులను అరికడతాం, నాణ్యమైన మద్యం అందిస్తాం" అని ప్రకటనలు బాహాటంగా ఇస్తున్నా ఇక్కడ అవేవీ చెల్లుబాటు కావడంలేదు. క్షేత్రస్థాయిలో అధికారులు ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని, ప్రభుత్వానికి రావాల్సిన శుంఖాన్ని రావాలంటే బద్వేల్ పట్టణంలో బెల్టుషా పులు లేకుండా చర్యలు తీసుకోవాలి. కాకుండా నిర్వహిస్తున్నవారిపై తక్షణ దాడులు నిర్వహించాల్సి వుంది.

హోరెత్తిన వైఎస్ఆర్సిపి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - పులివెందుల : చంద్రగిరి, కొత్తపల్లి గ్రామాలలో జరిగిన పులివెందుల జడ్పిటిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్ఆర్సిపి అభ్యర్థి హేమంత్ రెడ్డి, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, అధికార ప్రతినిధి సతీష్ కుమార్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ, మాజీ ఏమ్మెల్యే పెద్దా రెడ్డి, ఆయా గ్రామాల నాయకులతో కలిసి ప్రచారం హోరెత్తి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేడు బి.మఠానికిఎమ్మెల్యే రాక

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలో పరిధిలోని బ్రహ్మ సాగర్ రిజర్వా యర్ ఉన్న ఎడమ కాల్వ నీరు విడుదలకు మైదుకూరు శాసనసభ్యులు, పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా విడుదల చేయ డం జరుగుతుందని, టీడీపీ మండల అధ్యక్షులు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగు గంగ జిల్లా అది కారులు, ప్రజా ప్రతినిధులు, బ్రహ్మంగారి మఠం టీడీపీ నేతలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-కలికిరి: కలికిరి మండలం ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి, శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి డీలర్ సత్యనారాయణరెడ్డి మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రెడ్డి దొరబాబు రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన వారి ఆసుపత్రి ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ప్రతి ఒక్కరికి ఉపయోగకరంగా ఉందన్నారు.చెక్కులు అందుకున్న ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డికి, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటు న్నారని వారి కళ్ళలో ఆనంద భాష్పాలు చూస్తున్నామని అన్నారు.

రివర్స్ పద్ధతిలో ఓటర్లను షిఫ్ట్ చేస్తున్న టీడీపీ..

విశాలాంధ్ర - పులివెందుల : ఈ కూటమి ప్రభుత్వం దగాకోరు పద్ధతిలో అవలం బిస్తున్నదని, ఓటర్లను రివర్స్ పద్ధతిలో షిఫ్ట్ చేస్తున్నారని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని శుక్రవారం వైఎస్ అవినాష్ రెడ్డి విలేకరుల సమావేశంలో చెప్పారు. ఎక్కడా లేనివిధంగా ఓటర్ల సౌలభ్యం కోసం భూతులను ఏర్పాటు చేయడం చూస్తున్నామని కానీ ఈ కూటమి ప్రభుత్వ నాయకులు ఒక ఊరు నుండి ఇంకో ఊరుకు ఓటర్లను ఓటు వేయడానికి షిఫ్ట్ చేస్తున్నారని, కేవలం ఓటింగ్ శాతం తగ్గించేందుకు ఈ కుట్ర పన్నారని ఆయన విమర్శించారు. ఈ ఇంపాక్ట్ 36% అంటే 650 ఓట్లు నల్లపురెడ్డి పల్లెలో ఓటు వేయాలంటే నాలుగు కిలోమీటర్ల మేర నడుచుకుంటూ రావాలన్నారు. ఇంత అద్వానంగా ఓటర్ ను షిఫ్ట్ చేయడం దారుణం అన్నారు. ప్రతి ఓటరు నాలో కిలోమీటర్లు ప్రయాణించి ఓటు వేయ వలసి వచ్చేటట్లు ఈ కుతంత్రం పన్నార న్నారు. తెలుగుదేశం కుట్ర బయటపడిం దని, ఈ మధ్యకాలంలోనే మా నాయకు లపై దాడులు చేశారు, ఇష్టం వచ్చినట్టు తప్పుడు కేసులు పెట్టారన్నారు. ఎలక్షన్ కమిషన్ నిష్పత్తిపాతంగా ఎన్నికలను నిర్వ హించాలని, బూతులోను సీసీ కెమెరాలు అమర్చాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఎలక్షన్ కమిషన్ను విజ్ఞప్తి చేశారు.

ఫలించిన తాతంశెట్టి నాగేంద్ర వ్యూహం

విశాలాంధ్ర - రైల్వే కోడూరు : నియో జకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పగ డాల వరలక్ష్మి ఎంపికకు జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర వ్యూహం ఫలించింది. పదవుల కోసం అనేక రకాల ఒత్తిళ్లు ఎదురైనా అందరినీ ఆప్యాయంగా సముదా యించి తుది రూపు తీసురొచ్చి తన సత్తా చాటుకున్నారు. జనసేనపార్టీ వ్యవస్థాపకులు, ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుపోయి ఆయన సలహామేరకు అన్ని సామాజిక వర్గాలకు సమ న్యాయం చేసేలా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లారు.తమ నిర్ణయానికి అధిష్టానం కూడ అంగీకారం తెలిపేటట్టు వ్యూహాత్మకంగా వ్యవహరిం చారు. ఈనెల 11న సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పగడాల వరలక్ష్మి ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లను సిద్ధం చేశారు.రాజ్ కన్వెక్షన్‌లో కార్యక్రమానికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ హాజరవు తున్నారని తాతంశెట్టి నాగేంద్ర,తెలిపారు.

ప్రమాదపుటంచున రాతి చెరువు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని పోచంవాండ్లపల్లి సమీపంలోని రాతి చెరువు ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు నిండి మొరవ దగ్గర తెగిపోయే స్థితిలో ఉందని గ్రామస్తులు తెలిపారు.ఈ చెరువు పైన బేరిన్ చెరువు నుండి వరద నీరు అధికంగా రావడంతో చెరువు నిండిపోయి తెగిపోయే ప్రమాద స్థితిలో ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు.ఈ చెరువు తెగిపోతే 3 గ్రామాలలో వ్యవసాయ పొలాలకు ముప్పు ఉందన్నారు.

ఆత్మీయతకు ప్రతిరూపం

రక్షాబంధన్

నేడు రాఖీ పౌర్ణమి

విశాలాంధ్ర-పులివెందుల: రక్షాబంధన్ హిం దూ సంస్కృతిలో ఒక ముఖ్యమైన పండుగ. ఇది ప్రతి సంవత్సరం శ్రావణ మాసం పౌర్ణమి నాడు జరుపుకుంటారు. ఈ రోజు చెల్లెలు తన అన్నయ్య చేతికి రాఖీ కట్టి, ఆయనకు దీర్ఘాయుష్మాన్భవ అని ఆశీర్వ దిస్తుంది. అన్నయ్య కూడా చెల్లెలు జీవితాం తం రక్షణ కల్పిస్తానని ప్రమాణం చేస్తాడు. రక్షాబంధన్ కేవలం రక్త సంబంధాలకే పరిమితం కాదు. స్నేహం, అనుబంధం, పరస్పర గౌరవం ఉన్న ఏ బంధాన్నైనా ఈ రాఖీ కట్టి ముద్రించవచ్చు. ఈ రోజు సోదరులు, సోదరీమణులు మాత్రమే కాదు, సమాజంలో సౌహార్దం, ప్రేమ, రక్షణ అనే విలువలను పంచుకుంటారు.

రక్షాబంధన్ చరిత్ర

పూర్వం దేవతలకు, రాక్షసుల కు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై, తన పరివారమంతటినీ కూడ గట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సాహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది. రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది. సరిగ్గా ఆ రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను,లక్ష్మీనారాయణులను పూ జించి రక్షాను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. సమరంలో గెలిచిన ఇం ద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందు తాడు. శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబం ధనం.. నేడు రాఖీ పండుగగా ఆచారమైం దని పురాణాలు చెబుతున్నాయి.

ద్రౌపది - శ్రీకృష్ణుని బంధం

ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది, శ్రీకృ ష్ణుల అన్నాచెల్లెల అనుబంధం గొప్పది. శిశుపాలుడిని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృత జ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీనిచ్చినట్లు కథ వాడుకలో ఉంది.

జగన్, అవినాష్‌రెడ్డిల ఆధ్వర్యంలోనే వివేకా హత్య

జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ఆరోపణ

8పివిఎల్7,8 ఫోటోలు

విశాలాంధ్ర-పులివెందుల: వైసిపి అధినేత జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల ఆధ్వర్యంలో మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగిందని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ఆరోపించారు. వివేకా జయంతిని పురస్కరించుకుని శుక్రవారం పులివెందుల పట్టణంలో సునితారెడ్డిని ఆయన పరామార్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తమకు రాజకీయ వైరుధ్యం ఉంటుందని, కానీ హత్యలు ఇలాంటి దురాలోచనలు ఉండవన్నారు. జగన్‌కు వివేకా హత్య చేయించాలనే దుర్బుద్ధి ఎందుకు వచ్చిందో తమకు అర్థంకావడంలేదన్నారు. జగన్ అంతా నాటకాలమయమన్నారు. 2019 ఎన్నికల్లో బాబాయ్ వివేకా హత్యను వాడుకుని డ్రామాలాడారన్నారు. కోడి కత్తి శీను, గులకరాయి కేసు ఇటువంటివన్నీ డ్రామాలేనన్నారు. పోలీసులను విమర్శించడం మరొక డ్రామా అన్నారు. ఇప్పుడు జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో సరికొత్త నాటకానికి తెరలేపారన్నారు. జగన్ తీరు చూస్తే అంతా నాటకాలమయమన్నారు. 2019 ఎన్నికల తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలన్నీ ఏకపక్షంగా జరిగాయన్నారు. ఎక్కడా ఏ ఒక్కరినీ నామినేషన్ వేయనీయకుండా అడ్డుకున్న చరిత్ర జగన్‌దే అన్నారు. ఆరేళ్ల క్రితం జరిగిన వివేకా హత్య రోజున ఎవ్వరినీ అక్కడికి అనుమతించలేదన్నారు. ఎందుకంటే విషయమంతా బయటకు పొక్కుతుందని అవినాష్‌రెడ్డి హుషారయ్యారన్నారు. జగన్ హయాంలో ఇసుకు మాఫియా జరిగిందన్నారు. ఇప్పుడు జగన్ మద్యం కుంభకోణంలో ఇరుకున్నారన్నారు. వివేకా కేసు విషయంలో న్యాయమే గెలుస్తుందని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు.

చంద్రగిరిలో మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండలం ఇ కొత్తపల్లె పంచాయతీ పరిధి లోని చంద్రగిరిలో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వైసిపి తరుపున శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ వైసిపి అభ్యర్థి హేమంత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రబల్లిలో టిడిపి అభ్యర్థి లతారెడ్డి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండలం ఎర్రబల్లిలో శుక్రవారం జెడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తనకు ఓటు వేయాలని కోరుతూ ఓటర్లను అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఆమె ఇంటింటికి వివరించారు. తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

వైభవంగా సత్యనారాయణ స్వామి పూజలు

విశాలాంధ్ర- పెద్ద తిప్ప సముద్రం: స్థానిక విరూపాక్షేశ్వర స్వామి ఆలయంలో శనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం శుక్రవారం సాయంకాలం పున్నమి సంధ్యారాగం సత్యనారాయణ స్వామికి పంచామృతాభిషేకం. సత్యనారాయణ స్వామి పూజ మంగళ హారతి ఘనంగా నిర్వహించారు. ఆలయం లో ప్రత్యేక పూలతో అందంగా అలంకరించారు. పూజ మహత్యం పై భక్తులకు అర్థమయ్యే విధంగా వివరించారు. పూజలు కర్ణాటక రాష్ట్రం కు చెందిన మణికంఠ శర్మ మంజునాథ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

జిల్లా కేంద్రంలో ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలి :జిల్లా మేధావి సమాఖ్య

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ట్రామా సెంటర్ ను ఏర్పాటు చేయాలని కడప జిల్లా మేధావి సమాఖ్య అధ్యక్షుడు వివేకానంద రెడ్డి డిమాండ్ చేశారు. అత్యవసర సమయంలో రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులు కడప రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్తుంటే తిరుపతికి లేదా కర్నూలు కి తీసుకుని వెళ్లాలని చెబుతున్నారన్నారు. అదే ట్రామా సెంటర్ కడపలో ఉంటే ఎంతో మంది ప్రాణాలు కాపాడుకుంటారన్నారు. ఉదాహరణకు ప్రముఖ న్యాయవాది శ్రీనివాసులరెడ్డి కడప లో పేరు పొందిన న్యాయవాది సుధాకర్ బాబ్జి దగ్గర పని చేస్తూ గోటూరు వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యారన్నారు. 108 ద్వారా రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్తే రిమ్స్ ఆసుపత్రిలోని అత్యవసర విభాగ సిబ్బంది ఇక్కడ మాకు ఈ వైద్య సంబంధించి సదుపాయాలు లేవని సమాధానం ఇచ్చారన్నారు. గత్యంతరం లేక తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆయన మరణించారని పేర్కొన్నారు. అత్యంత అనుభవం కలిగిన రిమ్స్ వైద్యులు అన్ని సదుపాయాలు కల్పిస్తే ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ట్రామా సెంటర్ ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ప్రస్తుత పాలకులు దీని పై దృష్టి సారించాలని కోరారు.

గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేట ఆర్ఆర్-5 నూతన లేఔట్ నందు శుక్రవారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి తనయులు ముక్కా సాయి వికాస్ రెడ్డి భక్తిశ్రద్ధలతో శ్రీమాతమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆలయాలు నిర్మించడం వలన గ్రామాలలో ప్రశాంతత ఏర్పడుతుందన్నారు.ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెరిగినప్పుడు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గునిపాటి చెన్నరాయుడు, కల్లా చలపతి, తల్లెం రమణారెడ్డి, అనుమలగుండం చంద్రమోహన్,కొలారు నారాయణరెడ్డి,గల్లా నారాయణ, సాయివికాస్ రెడ్డి అనుచరులు తదితరులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణ మహోత్సవంలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర -మైదుకూరు : మైదుకూరు మండలం ఎల్లంపల్లి గ్రామం శ్రీ తిరుమల నాథ స్వామి వారి దేవాలయం ప్రాంగణంలో రేపు అనగా శ్రవణ పౌర్ణమి శనివారం గిరి ప్రదక్షిణ మహోత్సవానికి ముస్తాబు అవుతున్న ఆలయం శ్రవణా నక్షత్రం సందర్భంగా దేవదేవుడు శ్రీ తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు వేద పండితులు కమనీయంగా జరపనున్నారు.మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు గంటల వరకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం సాయంత్రం నాలుగు గంటల నుండి శ్రవణ పౌర్ణమి సందర్భంగా గిరిప్రదక్షిణ మహోత్సవం మొట్టమొదటిసారిగా జరుపనున్నారు.ఈ కార్యక్రమానికి మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు విరజానంద స్వామి వారు పాల్గొని గిరి ప్రదక్షిణ ప్రారంభించనున్నారు. గిరి ప్రదక్షిణ లో పాల్గొనే భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.ప్రతినెలా పౌర్ణమి రోజున గిరి ప్రదక్షిణ ఉత్సవాన్ని జరపనున్నారు భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

రెడ్డీస్ కాలనీ రామాలయంలో ఘనంగా ప్రారంభమైన ఉత్సవాలు

విశాలాంధ్ర- రాయచోటి : అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని రెడ్డీస్ కాలనీలో వెలసి ఉన్న శ్రీ రామాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో గత 42 నెలలుగా ప్రతినెల పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవాల నిర్వహణలో భాగంగానే వ్రత దీక్ష ఉద్యాపన,శ్రీ సీతారాముల కళ్యాణం,కుంభాభిషేకం,పట్టాభిషేక మహోత్సవాలను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటిరోజు అత్యంత భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించడంతో పాటు 220 కళాశాలతో వరలక్ష్మీదేవి ప్రతిమతో రెడ్డీస్ కాలనీ పరిధిలోని వీధులలో అత్యంత వైభవంగా ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు,పురుషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కలశాలను నెత్తిన పెట్టుకొని బ్యాండ్ మేళాలు,అర్చకుల వేదమంత్రాల మధ్య ఊరేగింపు చేపట్టగా పలువురు భక్తులు వరలక్ష్మి దేవిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఇంతవరకు జిల్లా చరిత్రలోనే ఏ రామాలయంలో చేయని విధంగా గడచిన 42 నెలలుగా మూడున్నర సంవత్సరాల పాటు ప్రతినెల హోమాలతో పాటు సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నారు.చివరి దశగా ఈనెల 8 వ తేదీన శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడంలో భాగంగా 220 మంది కలశాలతో బ్యాండ్ మేళాలు,భాజా భజంత్రీల మధ్య ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అలాగే 9 వ తేదీన ఉదయం ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు,మూల విగ్రహాలకు అభిషేకాలు,సుందరకాండ,వేద పారాయణం, భరతనాట్యం ఉంటాయన్నారు. అలాగే ఉదయం 10:30 గంటలకు కావలి వెంకటసుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు,సూరవు రాజు వెంకటరామరాజు కుటుంబ సభ్యులచే శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవం అత్యంత వైభవంగా చేపట్టనున్నారు.కళ్యాణం అనంతరం ఉత్సవాలకు హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు.అలాగే 10 వ తేదీన కుంభాభిషేకంతో పాటు శ్రీ సీతారాముల పట్టాభిషేకం మహదానంద భరితంగా జరుగుతుందన్నారు.అంతేగాక చివరి రోజు ఆదివారం సాయంత్రం 42 నెలలుగా సీతారాముల కళ్యాణోత్సవానికి సహకరించిన దాతలతో పాటు కలశాలు బుక్ చేసుకున్న దాతలు అత్యంత గౌరవప్రదంగా సన్మానించడంతో పాటు వారికి మెమెంటో లు,స్వామివారి లడ్డుతో పాటు లక్ష్మీదేవి,ఆంజనేయస్వామి ప్రతిమలు ఇవ్వనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.అలాగే ఆలయ కమిటీ సభ్యులతో పాటు దాతల సహకారంతో అత్యంత వైభవంగా జరగనున్న శ్రీ సీతారాముల ఉత్సవాలకు పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తజనం హాజరై స్వామిని దర్శించుకున్నారు.

ఎంపీ మిధున్ రెడ్డికోసం దర్గాలో ప్రార్ధనలు

విశాలాంధ్ర- పీలేరు: ఎంపీ. పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డికీబెయిల్ మంజూరు అవ్వాలంటు పట్టణంలోని మదనపల్లి రోడ్ లో రాష్ట్ర మైనారిటీ విభాగ సంయుక్త కార్యదర్శి షాకీర్ ఆధ్వర్యంలో బోదేషావల్లి దర్గా లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈసందర్బంగా షాకీర్ మాటలాడుతు ఎటువంటి తప్పు చేయని తమ ఎంపీని లిక్కర్ స్కాం అంటు కూటమి ప్రభుత్వం కక్ష కట్టి అక్రమంగా కేసు బానయించి జైల్లో పెట్టారని తెలిపారు. తమ ఎంపీకీ బెయిల్ వచ్చి, ఎటువంటి కేసు లేకుండా ఆణిముత్యంల బయటికి వస్తారని అయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉదయ్ కుమార్,ఆనంద్ , మసూద్, సునీల్ కుమార్ రెడ్డి,మునీర్, రమేష్ రెడ్డి ,వెంకట రమణ రెడ్డి , ఉబేద్ ఉల్లా,రియాజ్,దావూద్,ఇస్మాయిల్ , చిన్నా ,సురేంద్ర రెడ్డి , విజయ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

భారీ వర్షం నేల కూలిన చెట్లు

ధ్వంసమైన విద్యుత్ ట్రాన్స్ ఫారాలు -నీట మునిగిన పంటలు

విశాలాంధ్ర- రామసముద్రం : అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి పెద్ద పెద్ద చెట్లు నేలకూలాయి విద్యుత్ ట్రాన్స్ఫారాలు ధ్వంసమయ్యాయి పంటలు నీట మునిగాయి మండలంలోని మాలేనత్తం అరికెల మానే వారి పల్లి కుదురుచేమనపల్లి రాగిమాకులపల్లి మినికి చొక్కాడ్లపల్లి పెద్దకురపల్లిఊలపాడు పంచాయతీలలో పలు గ్రామాలలో పంటలు నీట మునిగాయి మినికి పంచాయతీలో గుంతవారిపల్లె గ్రామంలో రెండు విద్యుత్ ట్రాన్స్ఫారాలు విద్యుత్ స్తంభాలు నేలకూలి ధ్వంసం అయ్యాయి మూగ ఎర్ర పల్లి గ్రామంలో ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరింది పంటలు నీట మునిగి లక్షలాది రూపాయలు రైతులు నష్టపోయారు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మంచాలమ్మ ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

విశాలాంధ్ర-సంబేపల్లె: శ్రావణమాసంలో అమ్మవారికి మహిళలు విశేష పూజలు చేస్తారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా మండలంలోని నారాయణరెడ్డిపల్లె గ్రామం మంచాలమ్మ ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతం చేపట్టారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొని పూజలు చేశారు. ప్రతి ఇంట మహిళలు తలంటి స్నానాలు ఆచరించి వరలక్ష్మి దేవి పసుపు కుంకుమ గాజులు పుష్పాలతో అలంకరించి అష్ట ఐశ్వర్యాన్ని ప్రసాదించే దీపారాధన చేపట్టారు. సకల సౌభాగ్యాల తల్లి వరలక్ష్మి దేవి ఆయురారోగ్యాలను సుఖ సంతోషాలను సౌభాగ్యాలను ప్రసాదించాలంటూ పూజలు నిర్వహించారు. ప్రతి ఇంట ఐదు నుంచి తొమ్మిది మంది ముత్తైదువులకు పసుపు కుంకుమ సమర్పించారు. శ్రావణ శుక్రవారం విశేష పూజలు చేపట్టారు.

సమస్యలు బయటకు రాకూడదని

విద్యార్థి సంఘాలను పాఠశాలల్లోకి అనుమతించడం లేదు

ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ డిమాండ్

విశాలాంధ్ర - పీలేరు : పీలేరు నారాయణ కార్పరేట్ పాఠశాలల్లో చదువుతున్న ఆడబిడ్డలకు పాఠశాల యాజమాన్యం కనీస భద్రత కల్పించడంలో విఫలమైందని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ అన్నార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను పాఠశాల విషయాలపై ఎప్పటికప్పుడు ఆరా తీసి పాఠశాల విషయాలు కనుక్కుంటూ ఉండాలని తెలిపారు. అనేకమంది విద్యార్థులు పాఠశాలలో జరుగుతున్న వాటిని తల్లిదండ్రులకు చెప్పుకోలేక ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ కారణంగా విద్యార్థుల తరఫున గొంతు వినిపించే విద్యార్థి సంఘాల పై అక్కసుతోనే టిడిపి ప్రభుత్వం ఆ యొక్క జీఓ ను తీసుకొచ్చిందని ఆయన తెలిపారు. దీనికి నిదర్శనం నిన్న నారాయణ పాఠశాలలో జరిగిన సంఘటన ఉదాహరణమని తెలిపారు. గతంలో కూడా పీలేరు నారాయణ పాఠశాలలో ఇటువంటి సంఘటన విద్యార్థి సంఘాల దృష్టికి వస్తే ఆ రోజున వెళ్లి అటువంటి కీచక ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ గారికి మరియు ఇతర ఉన్నత సిబ్బందికి తెలియచేయడం జరిగింది. కానీ ఆ రోజున వారు ఆ సంఘటన సరిగ్గా పట్టించుకోకవడంతో మళ్ళీ ఇటువంటి సంఘటన జరగడం పై పూర్తి బాధ్యత పాఠశాల యాజమాన్యం పై ఉందని అన్నారు. ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల గొంతు నొక్కాలి అని రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని జీవోలు ఇచ్చిన తాము భయపడే ప్రసక్తి లేదని విద్యార్థుల సమస్యలపై కచ్చితంగా పోరాడుతామని తెలియజేశారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర- మదనపల్లి: అనారోగ్యం తో బాధపడుతున్న వారికి పీలేరు నియోజిక వర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సహకారంతో మన ఎడ్యుకేషనల్ మినిస్టర్ నారా లోకేష్ చెరువతో మరియు" ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ద్వార సీఎం సహాయ నిధి కింద లబ్ధిదారులకు నేరుగా చెక్ రూపంలో గుర్రంకొండ కు చెందిన షేక్ అహ్మద్ బాషా 88,984 రూ చెక్ : 28515148 మరియు ఖండ్రిగ గ్రామం. ఖాజా మొహిద్దిన్ కి 25, 655రూ చెక్ 413063 చెక్ రూపంలో గుర్రంకొండ తెలుగు దేశం యువత ద్వారా అందించడం జరిగింది. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ రాజకీయంలో యువత ముందుకు వచ్చి తమ సమస్యలు పరిష్కరించుకుంటూ గుర్రంకొండ అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని యువత ముందు ఉండాలని ఈ సందర్భంగా కోరారు. శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఎల్లవేళలా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ అందిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎండి జమీర్ ఖాన్ మాజీ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ ఎస్ ఎల్ టి బాబ్జాన్ షేక్ పర్వేజ్ అహ్మద్ మాజీ జన్మ భూమి కమిటీ మెంబెర్ పఠాన్ మహమ్మద్ టీడీపీ యూత్ లీడర్ మదను రెడ్డి శేఖర్, నరేష్, ఇస్మాయిల్ చింటూ, శౌకత్, సౌత్, ఇర్షాద్, అక్మల్ ఫరూక్, అహ్మద్ టైలర్, పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మీదేవి వ్రతం

విశాలాంధ్ర- వాల్మీకిపురం,: శ్రావణమాసం మూడో శుక్రవారంను పురస్కరించుకుని వరలక్ష్మీవ్రతం పండుగ సందర్భంగా మండల వ్యాప్తంగా వరలక్ష్మీదేవి వ్రతనోములను వైభవంగా నిర్వహించారు ఉదయం నుంచినే అమ్మవారి ఆలయాల్లో సామోహిక వరలక్ష్మీవ్రత నోముల కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని శ్రీ కామేశ్వరిదేవి ఆలయం, శ్రీ వాసవీ, లాభాల గంగమ్మ, దుర్గాదేవి, బోయకొండ గంగమ్మ, శ్రీ నల్లవీర గంగా భవాని, శ్రీ ధనలక్ష్మి అమ్మవారి ఆలయాల్లో వైభవంగా వరలక్ష్మి అమ్మవారి వ్రత నోములను నిర్వహించారు పెద్దఎత్తున మహిళలు ఆలయాలకు తరలి రావడంతో ఆలయ పరిసరాలన్నీ భక్తులతో నిండి పోయాయి. ఆలయ అర్చకులు వరలక్ష్మి వ్రతం విశిష్టతను భక్తులకు వివరించారు. మహిళలు ప్రత్యేకంగా రకరకాల పిండి వంటలను చేసి అమ్మవారికి సమర్పించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

మిట్స్ ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) ఆధ్వర్యంలో స్థానిక రెడ్డెప్ప నాయుడు కాలనీ లో వరలక్ష్మీ వ్రతం పూజ కార్యక్రమాన్నిఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పట్టణము లోని మహిళలు హాజరై అమ్మవారిని దర్శించుకొని అమ్మవారిని స్మరించుకున్నారు. శ్రావణ మాసంలో చాలా మంది హిందువుల ఇళ్లన్నీ దేవాలయాలుగా మారిపోతాయని, ఈ నెలలో శ్రావణ శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం ఎంతో ప్రాధాన్యత ఉందని యూనివర్సిటీ చాన్సులర్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి అన్నారు. అష్టలక్ష్ముల్లో వరాలిచ్చే తల్లి వరలక్ష్మీని శ్రావణ శుక్రవారం రోజున ప్రత్యేకంగా ప్రతి ఒక్కరు పూజిస్తారని ఆయన అన్నారు. పేద, ధనిక తారతమ్యం లేకుండా ఎవరికి వారు వారి శక్తి కొలది అత్యంత భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి అమ్మవారిని పూజించి, వ్రతాన్ని ఆచరించి ఈ నోమును నోచుకుంటారని, వరలక్ష్మీదేవి అష్టైశ్వర్య, భోగ భాగ్యాలను, సకల శుభాలను, ఆయురారోగ్యాలను ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుతున్నానని ఆయనన్నారు. కార్యక్రమంలో ద్వారకానాథ్, ప్రెసి డెంట్, ఆర్ ఆర్ ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ, విద్యాసాగర్ పాల్గొన్నారు.

పోస్టల్ ఇన్స్పెక్టర్ కు ఘన సన్మానం

విశాలాంధ్ర-రాయచోటి: కడప సౌత్ సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ ఎన్.సుబ్బారాయుడు ప్రమోషన్ పై ఏఎస్పీగా వెళుతున్న సందర్భంగా రామాపురం, లక్కిరెడ్డిపల్లె, బిటి పల్లె, సబ్ పోస్ట్ ఆఫీస్ ల పరిధిలోని గ్రామీణ డాక్ సేవకులు రామాపురంలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి బిజిడికెఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏ.వెంకట్రామిరెడ్డి అధ్యక్షత వహించారు. పోస్టల్ ఇన్స్పెక్టర్ రెండు సంవత్సరాల కాలంలో సమర్థవంతంగా పనిచేశారని జిడిఎస్ లను సక్రమమైన మార్గంలో నడిపించి డిపార్ట్మెంట్ ఆర్థిక అభివృద్ధికి జిడిఎస్ లభివృద్ధికి ఎంతో దోహదపడ్డారని రాష్ట్ర కార్యదర్శి వెంకట్రామి రెడ్డి కొనియాడారు. ఈ సమావేశంలో డివిజనల్ కార్యదర్శి శోభన్ బాబు మాట్లాడుతూ సుబ్బరాయుడు సేవలు అపూర్వమని, ఆయన మరెన్నో ఉన్నతమైన స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. సురేష్, రియాజ్, గోపి నాయక్, మాబుపీరాలు మాట్లాడుతూ పోస్టల్ ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు జీడీఎస్ ల సమస్యలు పరిష్కరించడంలో అహర్నిశలు పని చేశారని పేర్కొన్నారు. అనంతరం ఇన్స్పెక్టర్ ను దుశాలువలతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ డాక్ సేవకులు పాల్గొన్నారు.

తులసి రెడ్డిని సన్మానించిన పూల నజీర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఏపీ కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా నియమించబడిన రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసీ రెడ్డిని ప్రొద్దుటూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పూల నజీర్ ఘనంగా సన్మానించారు. తులసి రెడ్డి నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన నాయకుడని అన్నారు. అహర్నిశలు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారని, ఆయనకు మరిన్ని ఉన్నత పదవులు రావాలని ఆకాంక్షించారు. రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గేకు, వేణుగోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూల నజీర్‌తో పాటు మహబూబ్ బాషా, మునవర్, ఖాజాపీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ హాస్పిటల్స్‌ను తనిఖీ చేసిన ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాదికారి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌ను ఉప జిల్లా వైద్య మరియు ఆమె ఆరోగ్య శాఖాధికారి డా.గీత శుక్రవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించి, ఫైర్, బయో మెడికల్ వేస్టేజ్, పొల్యూషన్‌లకు కాల పరిమితి, హాస్పిటల్‌కు వచ్చిన రోగులకు సరైన వసతులు, హాస్పిటల్లో వార్డ్, వాష్ రూమ్స్, మంచినీరు, తగినంత సిబ్బంది ఉన్నారా లేదా అని పరిశీలించారు. అలాగే రికార్డులను చూసి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, ఆసుపత్రికి వచ్చిన రోగులకు అసౌకర్యం కలగకుండా చేయాలని, ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేనిచో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఆసుపత్రి నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మి వ్రత పూజలు

విశాలాంధ్ర -రామసముద్రం: శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని మండలంలో వైభవంగా వరలక్ష్మి వ్రత పూజలు నిర్వహించారు మండలంలోని మూగ ఎర్ర పల్లి లో వెలసిన పటాలమ్మ గుంత యంబాడి లో వెలసిన చౌడేశ్వరి దేవి ఆలయాలతో పాటు పలుగ్రామాలలో అమ్మవారి ఆలయాలలో వరలక్ష్మి వ్రత పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు అమ్మవారిని అలంకరించి అభిషేకాలు అర్చనలు చేశారు ఉచిత భోజనాలు భక్తులకు ఏర్పాటు చేశారు.

ఎమ్మెల్యేను కలిసిన అసిస్టెంట్ కమీషనర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ కొండయ్య ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ప్రొద్దుటూరుకు బదిలీపై వచ్చిన అసిస్టెంట్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కొండయ్య శుక్రవారం ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని కలిశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్తల గురివిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా 2వ మహాసభలను విజయవంతం చేద్దాం

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్ ,సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె: ఆగస్టు 10, 11 తేదీలలో మదనపల్లి లో జరుగుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా 2వ మహాసభల్లో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, సాంబశివ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాసభలకు అథిదులుగా సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య, హరినాథ్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన అన్నమయ్య జిల్లాలో నూతన పరిశ్రమలు చేసి, వలసలు నివారించడంలో పాలకులు పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు.జిల్లా సమగ్రాభివృద్ధికి 10వేల కోట్లు రూపాయలు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు నిర్మించాలని, హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా సాగునీరు, త్రాగునీరు అందించాలని, రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న చిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి, పిఎఫ్,ఈయస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు.పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టి రోడ్డు ప్రమాదాలు నివారించాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఆప్కాస్ వర్కర్స్ ను రెగ్యులరైజ్ చేసి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26వేలు అమలు చేయాలని కోరారు. ఆగస్టు 10 11 తేదీలలో మదనపల్లి లో జరుగుతున్న సీపీఐ జిల్లా 2వ మహాసభల్లో జిల్లాలోని ఏఐటీయూసీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అండర్-22 బాస్కెటు బాల్ జట్లు ఎంపిక

విశాలాంధ్ర-వాల్మీకిపురం: : స్థానిక ప్రభుత్వ పీవీసీ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో బాస్కెటు బాల్ అండర్ 22 మహిళా, పురుష బాస్కెటు బాల్ జట్లును ఎంపిక చేసినట్లు అన్నమయ్య జిల్లా డీఎస్ఈవో గౌస్ శుక్రవారం తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా సాప్ ఆధ్వర్యంలో వివిధ క్రీడాంశాలలో రాష్ట్రంలో నాలుగు జోన్లుగా విభజించింది ఇందులో జోన్-4 క్రీడా ఎంపికల్లో భాగంగా జిల్లా బాస్కెటు బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా బాస్కెటు బాల్ జట్ల ఎంపికలు శుక్రవారం నిర్వహించారు. సాప్ సహాయ కార్యదర్శి వై. నాగరాజు, ఆధ్వర్యంలో ఈ ఎంపికలు జరిగాయి. ఈ ఎంపిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా అండర్ 22 మహిళా, పురుష జట్లును ఎంపిక చేశారు. ఇక్కడ ఎంపికైన జిల్లా జట్టు క్రీడాకారులు రాయలసీమ జోన్ ఈనెల 16 వ తేది నుంచి 20వ తేది వరకు జరిగే జోనల్ స్థాయి బాస్కెటు క్రీడా పోటీల్లో పాల్గొంటారని డీఎస్ఈవో గౌస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాస్కెటు బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చింతల శ్రీధర్‌రెడ్డి, సెక్రటరీ రవిచంద్ర, ఎంఈవో సుబ్రహ్మణ్యం, ఎస్సై చంద్రశేఖర్, పీడీలు రెడ్డి నరప్రసాద్, కిరణ్, సీనియర్ క్రీడాకారులు సాయి భార్గవ్, అంజిబాబు, అఫ్రోజ్, ఇంతియాజ్, శ్రీనివాసులు, జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన బాస్కెటు బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

నేడు అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, శ్రీ కృష్ణాలయం కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక అన్వర్ థియోటర్ వద్ద శనివారం మధ్యాహ్నం 12:30గంటలకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

పౌర్ణమి సందర్భంగా అన్నదానాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రావణ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం శ్రీకాళహస్తిలో అన్నదానం కార్యక్రమాలు జరిగాయి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం దుకాణాల సముదాయం వద్ద శివ ఆడియోస్ అధినేత భూపతి ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. ఆలయానికి వచ్చిన భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓంకార స్వామి మఠం నిర్వాహకుడు రామస్వామి ఆధ్వర్యంలో కూడా అన్నదానం జరిగింది. బాపూజీ వీధిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కూడా అన్నదానం జరిగింది.

అనుబంధానికి, ఆత్మరక్షణకు ప్రతీక రక్షాబంధన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: విశ్వసోదర సౌభ్రాతృత్వానికి విజయానికి, ఆత్మరక్షణకు, విలువలకు ప్రతీక రక్షాబంధనం అని ఓం శాంతి భవన నిర్వాహకురాలు బ్రహ్మకుమారి శాంతా మరియు సౌజన్యలు తెలిపారు. శ్రావణ శుక్ర పౌర్ణమి సందర్భంగా వారు పలువురు ప్రముఖులకు సంప్రదాయ రీతిలో మొదట ఆత్మస్మృతికి గుర్తుగా తిలకం దిద్ది, ఆరావళి పర్వతాల నుండి తెచ్చిన యజ్ఞోపవీతమైన పవిత్ర రాఖీని, ఆయురారోగ్య ఐశ్వర్యాలకు ప్రతీకగా కట్టి మధుర గుర్తుగా మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా రాధానగర్‌లోని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి దంపతులకు, కౌన్సిలర్ పిట్టా బాలాజి, గురివిరెడ్డి దంపతులకు, మున్సిపల్ కమీషనర్ సి.రవిచంద్రా రెడ్డి, డీఎస్పీ పి.భావన, వన్‌టౌన్ ఎస్ఐ మరియు లైఫ్ హాస్పిటల్ వైద్యులు వై.చెన్నకేశవ రెడ్డి దంపతులకు బీకే శాంత మరియు సౌజన్యలు రాఖీలను ధరింపచేశారు. కుల, మతాలకు అతీతంగా భారతీయ సనాతన ఆచారాల్లో జరుపుకునే పండుగల్లో విశేషమైనది రక్షాబంధనం అని, విశ్వ మానవ కళ్యాణం కోసం స్త్రీ, పురుష, చిన్న, పెద్ద అందరికి భగవంతుని రక్షణ అవసరమని చెప్పేదే రక్షాబంధనం అని, సంస్కృతి సాంప్రదాయాలతో మిళితమైన రాఖీ పండుగ మానవ సంబంధాలను పటిష్టం చేస్తూ, కుటుంబ బంధాలను బాంధవ్యాలుగా బలపరుస్తుంది అన్నారు.

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

విశాలాంధ్ర -కార్వేటినగరం: వరలక్ష్మీ వ్రతం వేడుకలను మహిళలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీటీడీ అనుసందానంగా ఉన్న శ్రీసంతాన వేణుగోపాల స్వామి ఆలయఆవరణంలో వెలసి ఉన్న శ్రీమహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మూల విరాట్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అలాగే ఆలవరణంలో ఉన్న ఊంజల్ మండపం వద్ద అమ్మవారికి టీటీడీ వేదపండితులు వేద మంత్రాల నడుమ పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, నారికేళీ జలాలతో అభిషేకించారు. అనంతరం అమ్మవారిని పట్టు వస్త్ర,సుగంధ భరిత పుష్పమాలికలు. విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వరలక్ష్మీ వత్రాన్ని పురస్కరించుకుని అధిక సంఖ్యలో దంపతులు అమ్మవారి వ్రతంలో పాల్గొన్నారు. భక్తులకు టీటీడీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు, గాజులు, పసుపు, కుంకుమ వంటి సామగ్రిని అందించారు. అలాగే మండల కేంద్రంలో వెలసి ఉన్న శ్రీదౌపది ధర్మరాజుల స్వామి ఆలయంలో అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు మోహనకుమార్ ఆధ్వర్యంలో వెయ్యి మందికి వరలక్ష్మీ వ్రతం పూజా సామగ్రిని అందించారు. అదే విధంగా మండలంలోని ఆశత్తూరు సమీపంలో వెలసి ఉన్న ముత్యాలమ్మ, బంగారమ్మ, పడివేటమ్మ ఆలయాల్లో కూడా వరలక్ష్మీ వ్రతాన్ని మహిళా భక్తులు భక్తి శ్రద్ధలతో వ్రతాన్ని నోచుకున్నారు ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, ద్రౌపదీదేవి ఆలయ కమిటీ అధ్యక్షుడు, కమిటీ సభ్యులు పలువురు భక్తులు పాల్గొన్నారు.

30 నుంచి ఆశా యూనియన్ రాష్ట్ర మహాసభ

కరపత్రాలు ఆవిష్కరించిన రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్. వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర-కడప రూరల్ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తు ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కార ఉద్యమ కార్యాచరణకు ఈనెల 30, 31 వ తేదీలలో కడపలో జరగనున్న ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభ వేదిక కానుందని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటసుబ్బయ్య, యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి సుభాషిణి తెలిపారు. మహాసభ కరపత్రాలను కడపలోని హొరమిన్ భవన్ లో యూనియన్ జిల్లా సమితి ఆధ్వర్యంలో వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ వెంకటసుబ్బయ్య, పి సుభాషిణి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆశా కార్యకర్తలను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేసేందుకు, అంతవరకు కార్మికులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 32 వేల రూపాయలు ఇవ్వాలని, ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, రాష్ట్ర సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటి వేణుగోపాల్, ఎల్ నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశాలకు ఇచ్చిన హామీలకు జీవోలు జారీ చేయాలని, పెండింగ్ లో ఉన్న లెప్రసి, టీబీ, కరోనా అలవెన్స్ ఇవ్వాలని వామపక్ష ప్రజాతంత్ర, కార్మిక సంఘాలను సంఘటితం చేసి పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు మహాసభలు కేంద్ర బిందువు కానున్నాయని ఆ దిశగా కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. మహాసభల సందర్భంగా 30వ తేదీ ఉదయం 11 గంటలకు కడప పాత కలెక్టర్ ఆఫీసు నుండి మహా ప్రదర్శనను, అనంతరం వైయస్సార్ ఆడిటోరియం నందు సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు చాముండేశ్వరి, హేమ, రమీజాబీ, వేదవతి, అన్నమయ్య జిల్లా కన్వీనర్ రత్న, జిల్లా అధ్యక్షురాలు యు. మరియమ్మ, జిల్లా కోశాధికారి సి. అమ్ములు పాల్గొన్నారు.

నాలుకలపై నాట్యమాడిన పాండవోద్యోగ పద్యాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: తిరుపతి వెంకట కవులుగా ప్రసిద్ధులైన దివాకర్ల తిరుపతి శాస్త్రి, చెళ్ళపిళ్ల వెంకట శాస్త్రి గార్లు రాసిన 'పాండవోద్యోగం 'నాటకంలో పద్యాలు ఆంధ్రదేశమంతా ఊరూరా మారు మ్రోగాయని, ప్రజల నాలుకలపై నాట్య మాడయని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లి కార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారు తిరుపతి వెంకట కవుల్లో ఒకరైన చెళ్ళపిళ్ల వెంకట శాస్త్రి 156వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రసిద్ధ రంగస్థల కళాకారులు హార్మోనిస్టు యడవల్లి రామ లింగయ్య, దేవరశెట్టి గంగయ్య, ప్రకాశం, మురళి,బాలఓబయ్య, శ్రీనివాసరాజు, వెంకటసుబ్బయ్య, రాజారావు, నరసింహారెడ్డి, ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

14నెలల్లో ఒక్క ఇల్లు నిర్మించలేదు

ఇళ్ల స్థలాలపై పోరాటం తప్పదు ..సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : కూటమి ప్రభుత్వ అధికారం లేదు రాగానే పేదలందరికి పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం నాలుగు లక్షలు ఇచ్చి ఇల్లు నిర్మించి పేదల సొంతింటి కల నెరవేరుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చే 14 నెలలు అవుతున్నా ఇంతవరకు అతిగతి లేదని పేదల సొంతింటి కల ఎప్పుడు నెరవేరుస్తారో చెప్పాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)జిల్లా కార్యదర్శి చంద్ర చెప్పాలని కూటమి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు ఒక సెంటు స్థలం సరిపోదని ఇచ్చిన ఒక సెంటు కూడా నివాసయోగ్యం కాదని గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానిక అయ్యే ఖర్చు కేంద్ర ప్రభుత్వం లక్షా యాభై వేలు రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల యాభై వేలు అందిస్తామని ప్రగల్భాలు పలికిన కూటమి ప్రభుత్వం అధికారం లేక వచ్చి 14 నెలలు అవుతున్న నేటికీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం 2.0 పై నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా పేదలపై చిన్నచూపు చూస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం ద్వారా పట్టణ ప్రాంతాలలో ఇంటి స్థలం కలిగి ఉన్నవారు ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇండ్లు మంజూరు చేస్తే ఇంటి నిర్మాణం చేసుకోవాలన్న ఆశలతో పేదల ఎదురుచూస్తున్నారు. ఇదో చేస్తాం అదో ఇస్తాం డిసెంబర్ లో చేస్తాం చేస్తాం మార్చిలో చేస్తాం అంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప నేటికీ మంజూరు చేయలేదన్నారు. పట్టణ ప్రాంతాలలో సొంత ఇండ్లు లేక బాడుగ ఇండ్లలో ఉండలేక ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు ఉంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేద వ్యక్తం చేశారు. ఇండ్ల ఇంటి స్థలాలు మంజూరు చేస్తే వారి సొంత ఇంటి కల నెరవేరుతుందన్నారు ప్రతి కుటుంబానికి సొంత ఇండ్లు అత్యవసరమన్నారు. పేదల ఇండ్లు మంజూరు చేయకుండా పెద్దలు విలువైన స్థలాలు భూములు కొల్లగొడుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చి పేదలకు ఇండ్లు స్థలాల మంజూరుచేసి పేదలకు ఇండ్లు నిర్మించకపోతే పోరాటం తప్పదని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు కె సి బాదుల్లా, నగర కార్య వర్గ సభ్యులు కె మునెయ్యలు పాల్గొన్నారు.

వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి :సిపిఐ

విశాలాంధ్ర- బద్వేలు : బద్వేల్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో వెంకటరామయ్య అధ్యక్షతన వృత్తిదారుల సమావేశం జరిగింది. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం లోని వివిధ వృత్తిదారులకు ఇంటి స్థలాలు బంజరు భూములు కేటాయించడంతో పాటు ప్రత్యేకంగా రుణాలు మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం పేదలను ఆదుకోవడంలో చొరవ చూపాలని కోరారు. సిపిఐ రాష్ట్ర మహాసభలకు పెద్ద సంఖ్యలో వృత్తిదారులను సమీకరించి ఒంగోలు నగరానికి తరలించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కన్వీనర్ గా ఐ. వెంకట రామయ్య. కో కన్వీనర్ లుగా సుంకర శివ ప్రసాద్ రెడ్డి. కత్తి బాలసుబ్బయ్య. కమిటీ సభ్యు లుగా ఓ. రవి. మార్తాల సుబ్బ రాయుడు. కత్తి వెంకట్. సుంకర క్రాంతి. సుంకర శశి కుమార్. చప్పిడి సుబ్బారెడ్డి. లను కమిటీ గా ఎన్నుకున్నారు.

టీడీపీ నేతలు ఎన్ని కుట్రలు చేసినా ఒంటిమిట్ట జడ్పీటీసీ వైసీపీదే : గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్.

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం లో జరిగే జడ్పీటీసీ ఎన్నికల ప్రచారంలో గల్ఫ్ కువైట్, దుబాయి కమిటీ సభ్యులు నాయని మహేశ్వర్ రెడ్డి, ఇరుగం రెడ్డి సుబ్బారెడ్డి, మన్సూర్ చంద్రశేఖర్ రెడ్డి, సయ్యద్ అక్రమ్, పులపుత్తూర్ సురేష్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అలీ అక్బర్, అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్, 31 డివిజన్ కార్పొరేటర్ అజ్మతుల్లా, ఎన్నార్ఐ షేక్ గయాజ్, పి రెహమాన్ ఖాన్, షేక్ ఫారూఖ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ, ఇంటింటికి తిరిగి వై.యస్.ఆర్. కాంగ్రెస్ అభ్యర్థి ఎరగంరెడ్డి సుబ్బారెడ్డి గారి ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు ఎన్ని కుట్రలు కుయుక్తులు పన్నిన వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి విజయం తథ్యమని మా కన్నా ముందే మహిళలే సర్వాత్రికా ఎన్నికల సమయంలో ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలు సం నికి 3 గ్యాస్ సిలిండర్లు అని చెప్పారు. మహిళలకు ప్రతి నెల 15 వందలు ఇంత వరకు ఇవ్వకుండా మోసం చేసినాడు చంద్రబాబు ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అన్నాడు. ఈ జడ్పీటీసీ ఎన్నికల కొరకు వాగ్దానం చేసినట్లు ఉందని ఈ ఎన్నికలు అయిపోయిన తర్వాత ఉచిత బస్సు పథకం ఉంటాదని నమ్మకం లేదని మహిళలు తెలిపారన్నారు.ఉచిత మోసపూరిత వాగ్దానాలు చేసిన తెలుగుదేశం పార్టీకి బుద్ధి వచ్చేలా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను వైఎస్ఆర్సిపి గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి. హెచ్. అభ్యర్థించారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన నాగేంద్ర నాయుడు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప 6వ డివిజన్ విద్యుత్ నగర్లో శుక్రవారం సి సి రోడ్డు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ నాగేంద్ర నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రోడ్లు కాలువలు ప్రజల అవసరానికి అనుగుణంగా పనులు చేపడుతున్నామన్నారు. కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా టిడిపి ఇంచార్జి కిరణ్ యాదవ్, పూర్ణ చంద్రనాయుడు. సుధాకర్. సుబ్బారాయుడు. విద్యుత్నగర్ ప్రజలు పాల్గొన్నారు.

11న మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పగడాల వరలక్ష్మి ఆగష్టు 11 సోమవారం రాజ్ కన్వెన్షన్ హాలులో ప్రమాణ స్వీరోత్సవ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు పూర్తి చేశారు. చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరవుతున్నారని తాతంశెట్టి నాగేంద్ర, జోగినేని మణి, పిసిఎన్ బ్రదర్స్ పగడాల చంద్రశేఖర్, వెంకటేష్ తెలిపారు.

స్వాతంత్ర్య వేడుకలకు సుండుపల్లె విద్యార్థులు

విశాలాంధ్ర – సుండుపల్లె : జిల్లా కేంద్రమైన రాయచోటి పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఈ నెల15న ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల స్కౌట్స్ మాస్టర్ నాగేంద్ర బాబు,గైడ్ క్యాప్టెన్ రాధా రాణిలు తెలిపారు. అన్నమయ్య జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా, క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో జిల్లా కలెక్టర్, ఎస్పీల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నలుగురు స్కౌట్స్ విద్యార్థులు,నలుగురు గైడ్ విద్యార్థినులు ప్రదర్శనలు ఇవ్వనున్నారన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర కడప, అన్నమయ్య జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు :

కమలాపురం, జమ్మలమడుగు, ఒంటిమిట్ట, దువ్వూరు, వి.యన్.పల్లి, వల్లూరు, చక్రాయపేట, సిద్దవటం, బద్వేల్ రూరల్, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, గోపవరం, బి.కోడూరు, సి.కె.దిన్నె, కాశినాయన, చిట్వేల్, పుల్లంపేట, చిన్నమండ్యం, కె.వి.పల్లి, కలకడ, కురబలకోట, ములకలచెరువు, రైల్వేకోడూరు రూరల్, పీలేరు రూరల్, తంబళ్లపల్లి, నిమ్మనపల్లి, పెనగలూరు, ఓబులవారిపల్లి, మదనపల్లి రూరల్

వివరాలకు: 99855 89444